గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 25-08-2023

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-08-25 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2023-08-26 | 2023-08-27 | 2023-08-28 | 2023-08-29 | 2023-08-30 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 6.0 | 1.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.1 | 34.2 | 34.8 | 35.2 | 35.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.6 | 24.9 | 25.2 | 24.8 | 24.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 81 | 77 | 74 | 69 | 72 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 48 | 50 | 45 | 43 | 44 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8 | 8 | 8 | 8 | 8 |
| గాలి దిశ (డిగ్రీ) | 240 | 250 | 260 | 280 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 6 | 4 | 4 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 34-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున నేలలో తేమ ఉన్నప్పుడు కంది, ఆముదం, సజ్జ, జొన్న మరియు ఉలవ వంటి పంటలు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో మొదలు కుళ్ళు నివారణగా ఎకరాకు 400 మి.లీ. హెక్సాకోనజోల్ 200 లీటర్ల నీటికి కలిపి మొక్కంతా తడిచేలా పిచికారి చెయ్యాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి పంటలో ఆకుముడుత ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) థయోక్లోప్రిడ్ 0.25 మి.లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం వాతావరణం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా సాఫ్ (బావిస్టిన్ + మాంకోజెబ్) 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| మైజ్ | • ప్రస్తుతం మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| బొప్పాయి | • జామ మరియు బొప్పాయిలో పండు ఈగ ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మిథైల్ యుజనాల్ ఎరలు ఎకరాకు 8 చొ.న తోటలలో అమర్చుకొని పురుగును నియంత్రించుకోవాలి. • పండు ఈగతో పాడయి రాలిపోయిన కాయలను పోగు చేసి చెత్తతో కాల్చివేయాలి. జామ పండ్ల గుజ్జును పళ్ళెంలో వేసి, ఈగలకు ఎరలుగా పెట్టాలి. పళ్ళెంలో కొద్దిగా క్రిమి సంహారక మందును కూడా గుజ్జుతో పాటు కలపాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |